

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

యువత ఓట్లే కీలకం



గెలుపోటములను డిసైడ్ చేసేది వీళ్లే...

- 48.87శాతం మంది 39ఏండ్లలోపు వారే!
- యువతపై ప్రత్యేక దృష్టిసారించిన అన్ని రాజకీయ పార్టీలు
- నిర్ణయాత్మక పాత్రను పోషించనున్న మహిళలు
- యువత చేరికలకు తాయిలాలతో గాలం
- ఇప్పటికే ఎన్నికల ఇన్‌చార్జిలను నియమించిన బీఆర్ఎస్
- క్షేత్రస్థాయిలోకి వెళ్లేందుకు ఫోన్‌కాల్స్ వినియోగం
- రోజులో మూడు, నాలుగుసార్లు ఓటర్లకు వాయిస్‌కాల్స్



18ఏండ్ల నుంచి 39ఏండ్ల మధ్యవయసు ఓటర్లు నియోజకవర్గాల వారీగా ఉన్న వారి వివరాలు

నియోజకవర్గం	18-19	20-29	30-39
కరీంనగర్	6,356	64,257	87,924
చొప్పదండి	5,377	44,950	53,505
మానకొండూర్	4,826	40,781	59,734
హుజూరాబాద్	7,568	50,452	64,098
కోరుట్ల	7,378	48,365	57,374
జగిత్యాల	6,959	46,297	50,248
ధర్మపురి	6,995	46,752	53,233
వేములవాడ	5,345	44,852	55,400
సిరిసిల్ల	5,714	46,670	52,262
పెద్దపల్లి	7,231	49,316	66,241
మంథని	7,144	48,406	62,969
రామగుండం	4,990	41,723	63,335
మొత్తం	75,883	5,72,821	7,33,429

ఈ సార్వత్రిక ఎన్నికల్లో యువత, మహిళల ఓట్లే అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రధాన భూమిక పోషించనున్నాయి. అందులోనూ ప్రతి నియోజకవర్గంలోనూ 39 ఏండ్లలోపు ఓటర్లు 48శాతం నుంచి 52శాతం మేర ఉండటం ఇందుకు అద్దం పడుతోంది. దీంతో యువత, మహిళల ఓట్లపైనే ఆయా ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టిసారించాయి. తాయిలాలతో పార్టీలో చేరికలకు తెరతీశాయి. ఇందులో అధికారపార్టీ ముందువరుసలో ఉండగా.. ఆసల్యంగా అభ్యర్థుల ప్రకటన వచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కొంత వెనుకబడే ఉన్నాయి. అయినప్పటికీ అధికారపార్టీలో అసంతృప్తులకు ఆహ్వానాలు పలుకుతున్నాయి. ప్రధానంగా ఫోన్‌కాల్స్‌తో రోజుకు మూడు, నాలుగు సార్లు ఓటర్లను ఆశీర్వదించాలని వేడుకుంటున్నారు.

– నవతెలంగాణ – కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 నియోజకవర్గాల్లో 28.30లక్షల మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 18–19 ఏండ్ల మధ్య వయసు వాళ్లు 75,883 మంది, 20–29ఏండ్ల మధ్యవయసు వాళ్లు 5,72,821 మంది, 30–39ఏండ్ల మధ్యవారు 7,33,429 మంది ఉన్నారు. మొత్తంగా 13లక్షలా 82వేల 133 మంది (48.87శాతం) 39ఏండ్లలోపు వయసువారే ఉన్నారు. అందులోనూ అత్యధికంగా 30–39ఏండ్లలోపు ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని 13 నియోజకవర్గాల్లో 30ఏండ్ల నుంచి 39సంవత్సరాల మధ్య వయసున్న ఓటర్లే ఒక్కో సెగ్మెంట్‌లో కనీసంగా 60వేల ఓట్ల నుంచి 80వేల ఓట్లు వీరివే ఉన్నాయి.

మిగతా 2లో...



దెబ్బ మీద దెబ్బ

రాలుతున్న కమలం రేకులు !

- బీజేపీ వేములవాడ నియోజవర్గంలో ముసలం
- తుల ఉమా, వికాస్ వర్గాల మధ్య భగ్గుమన్న విభేదాలు
- హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల నిరసన..
- టికెట్ వికాస్ కేటాయించాలని నినాదాలు..
- పార్టీ కండువాలు మార్చేవారికి టికెట్ ఎలా ఇస్తారని నిలదీత
- తుల ఉమా బీఆర్ఎస్ కోవర్టుగా బీజేపీ శ్రేణుల ఆరోపణ

నవతెలంగాణ – వేములవాడ

ఎన్నికల ముందు బీజేపీకి షాకులు మీద షాకులు తగులుతూనే ఉన్నాయి. పార్టీ శ్రేణుల మధ్య ఉన్న విభేదాలు భగ్గుమన్నాయి. ఏకంగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిరసన, ధర్నాకు కూర్చున్నారు. వేములవాడ బీజేపీ అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేస్తూ వికాస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. వికాస్ మాత్రం పార్టీ నిర్ణయమే శిరోధార్యం అంటున్నారు. రేపటి రోజుతో నామినేషన్ ప్రక్రియ ముగియనుండగా ఆయన వర్గం మాత్రం తులా ఉమా టికెట్టు మార్చాలని వేములవాడ పార్టీ కార్యాలయంలో ప్లకార్డులతో నిరసన చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రచారంలో దూసుకుపోతుంటే బీజేపీ కొట్లాటలతో సమయం వృథా చేస్తున్నారు. నియోజకవర్గంలో గెలిచే అభ్యర్థి వదిలి, ఓడీ అభ్యర్థికి టికెట్ ఇచ్చారని తుల ఉమా, వికాస్ వర్గాల మధ్య అగ్గి రగులుకున్నట్లు అయింది. పార్టీలో ఎప్పుడు ఏమి జరుగుతుందో..? ఎవరు ఎప్పుడు పార్టీ కండువాలు మారుస్తారో? తెలియక పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డారు. వెరసీ ముందుచూపుతో ఇతర పార్టీల జంప్ కావడంతో కావడంతో కమలం రేకులు రాలుతున్నాయి.

మిగతా 2లో...

వామపక్ష ప్రజాతంత్ర అభ్యర్థులను గెలిపించండి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లేల బాలకృష్ణ

నవతెలంగాణ–జగిత్యాల టౌన్ :

మన రాష్ట్రంలో జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో సీపీఐ(ఎం) 3 లక్ష్యాలతో వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రజా సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం జగిత్యాల జిల్లా సీపీఐ(ఎం) జిల్లా ఆఫీస్‌ను సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు భూతం సారంగపాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా లెల్లేల బాలకష్ణ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్ల కాలంలో రాష్ట్ర సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, దేశవ్యాప్తంగా బీజేపీ ప్రజల మధ్య మతోన్మాద విచ్చిన్నకర విధానాలను ప్రేరేపిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని కోట్లాది రూపాయల ప్రజా సంపదను బడా పెట్టుబడిదారులకు అమ్మేస్తుందని ఎన్నికల్లో



బీజేపీని ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు సీపీఐ(ఎం) ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్, జిల్లా కన్వీనర్ సులోచన, ఐద్వా జిల్లా కార్యదర్శి వెలుగొండ పద్మ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గర్వందుల రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ చంద్రన్నలు పాల్గొన్నారు.

ఇవి మీ తలరాత మీరే రాసుకునే ఎన్నికలు

చుట్టపుచూపుగా వచ్చేవారి మాటలు నమ్మొద్దు : మంత్రి కేటీఆర్

3లో...

ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడానికి సదస్సులు

రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి ఎన్.ప్రేమలత

3లో...

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - రుద్రంగి :రుద్రంగి గ్రామానికి చెందిన ఎల్లా రాజయ్య ఎంకవ్వ భార్యభర్తలు అనారోగ్యంతో మృతి చెందగా వారి ఇద్దరు పిల్లలు మల్లేష్ ప్రమీల అనాథలు అయ్యారు. ఉండానికి ఇల్లులేక పేదరికంతో బాధపడుతున్నారు. ఈ నిరుపేద పిల్లలు దాతల సహాయం కోసం చూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సామజిక సేవకుడు మర్రిపెల్లి విశాల్ తన మిత్రుడు పోతారం గ్రామానికి చెందిన ఉంబరవేణి రమేష్‌కి తెలుపగా సౌదీ నుంచి తన కొడుకు పుట్టిన రోజు సందర్భంగా రూ.11000, మరో ఇద్దరు రూ.2000 మొత్తం రూ.13000 నిరుపేద కుటుంబానికి అందజేశారు.


ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న విశాల్ మిత్ర బందం

చెల్మెడ నామినేషన్‌కు తరలివెళ్లిన నాయకులు

నవతెలంగాణ - రుద్రంగి : వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి చల్మేడ లక్ష్మి నరసింహారావు నామినేషన్ వేస్తున్న సందర్భంగా రుద్రంగి మండలం నుండి భారీగా బైక్ ర్యాలీతో బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా ఎంపిపి గంగం స్వరూప మహేష్,జడ్పిటిసి గట్ల మీనయ్య మాట్లాడారు. పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి నియోజకవర్గ ప్రజలు ఆలోచించి కారుగుర్తుకు ఓటేస్తే వేములవాడ ఎమ్మెల్యేగా చల్మేడ గెలుస్తారన్నారు. కార్యక్రమంలో, మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, గ్రామ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.


బైకులపై ర్యాలీగా తరలి వెళ్తున్నా నాయకులు

సిరిసిల్లలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం నర్సయ్య మాట్లాడుతూ సిరిసిల్లలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఎల్లారెడ్డిపేట నుండి కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో వెళ్లినట్టు తెలిపారు. గ్రామ గ్రామాన ఆరు స్కీముల గ్యారంటీ కార్డుల ద్వారా ప్రచారం ముమ్మరంగా చేశామన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శి పసుల కృష్ణ, కార్యదర్శి లింగంగౌడ్, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా డబుల్ బెడ్‌రూం కేసీఆర్‌నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు ఎలగందుల అనసూయ నర్సింలు, మాజీ సర్పంచ్ నేవూరి మమతా వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డిలు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ బంధారపు బాల్‌రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు అప్సర ఉన్నిసా, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు హసన్, ఎఎంసి డైరెక్టర్ మెండె శ్రీనివాస్‌యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్‌రెడ్డి, గంట వెంకటేష్‌గౌడ్, భాస్కర్ రెడ్డి, బాబు, గణేష్, సుంకి భాస్కర్, ఎరుపుల తిరుపతి, దర్శనాల వెంకటేష్, జూబేర్‌లు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జిల్లాకు చేరుకున్న పోలీస్ అబ్జర్వర్ వినీత సాహు

నవతెలంగాణ - సిరిసిల్ల : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురురువారం పోలీస్ అబ్జర్వర్‌గా జిల్లాకు వచ్చిన పోలీస్ అబ్జర్వర్ వినీత సాహుకు పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జిల్లా శాంతిభద్రతల నిర్వహణ, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, ఇప్పటివరకు జిల్లాలో పట్టుబడిన అక్రమ సరుకు, డబ్బు, మద్యం, ఎన్నికల సమయంలో కేంద్ర బలాగాల వినియోగం, సమస్యాత్మక ప్రాంతాలు పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై పోలీస్ అబ్జర్వర్‌కు జిల్లా ఎస్పీ వివరించారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు ఉన్నారు.


పోలీస్ అబ్జర్వర్ వినీత సాహూకు పుష్పగుచ్ఛమందిస్తున్న ఎస్పీ అఖిల్ మహజన్

యువత ఓట్లే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాత్మక పాత్రను పోషించనున్న మహిళలు

మహిళల ఓట్లు అభ్యర్థుల గెలుపోటములను ప్రభావం చూపన్నాయి. ప్రతి నియోజకవర్గంలో 3వేల నుంచి 8వేల ఓట్ల మధ్యన మహిళల ఓట్లే అధికంగా ఉన్నాయి. 12 నియోజకవర్గాల్లో పురుష ఓట్లు 14,10,43ముంటే మహిళల ఓట్లు 14,65,094 ఓట్లు ఉన్నాయి. జిల్లాల వారీగా పరిశీలించినా మహిళలే అధికంగా ఉన్నారు. కరీంనగర్ జిల్లాలో పురుషులు 5,09,498 మంది ఉంటే మహిళలు 5,24,630 ఓటర్లు ఉన్నారు. పెద్దపల్లి జిల్లాలో 3,45,829 పురుష ఓటర్లు ఉంటే మహిళలు 3,48,729 మంది ఉన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో పురుషులు 2,22,815 మంది ఉంటే మహిళలు 2,36,106 మంది ఉన్నారు. జగిత్యాల జిల్లాలో 3,32,293 మంది పురుషులు ఉంటే మహిళలు 3,55,629మంది ఉన్నారు.

ఊపందుకున్న ప్రచార హోరు...

బహిరంగసభలు, ప్రచారాల్లో రాజకీయ ఆరోపణలు, ఎదురుదాడులతో ఆయా పొలిటికల్ పార్టీలు ప్రచార వేడిని పెంచాయి. తొమ్మిదేండ్లలో తాము చేసింది బీఆర్ఎస్ నేతలు వివరిస్తూ ఉంటే... ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజల్లో అసంతృప్తులను కోట్ చేస్తూ ప్రత్యర్థిపార్టీల అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే ఖరారైన అధికాపార్టీ నాయకులు అభివృద్ధిపనులు, సంక్షేమ పథకాల వేగంపెంచడంతోపాటు ఆత్మీయ సమ్మేళనాలతో కొంత ప్రచారంలో ముందువరుసలో ఉన్నారు. అందులోనూ అధికారపార్టీ అభ్యర్థులు తమ గెలుపు కోసం నానా తంటాలూ పడుతున్నారు. ఇప్పటికే బూత్‌లెవల్‌లో ఇన్‌చార్జులను నియమించుకున్న బీఆర్ఎస్.. ఆయా బూత్‌లలో ప్రతి వంద మందికి ఒక పరిశీలకున్ని నియమించింది. క్షేత్రస్థాయిలో అసంతృప్తులు, పార్టీ ఫిరాయించే కార్యకర్తల వెంట షాడోలా వీరి పని సాగుతోంది. దీంతో ఎక్కడైతే అలాంటి పరిస్థితులు ఉంటే వెంటనే బుజ్జగింపులకు తెరలేపుతున్నారు. ఇదే సమయంలోనూ ఎప్పటికప్పుడు జనంలో ఓటర్ల నాడి పసిగట్టే పనిలోనూ ఉన్నారు. ఎప్పటికప్పుడు సర్వేలు చేయించుకుంటూ బలహీనంగా ఉన్న వర్గాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేస్తున్నారు. మరోవైపు వాయిస్‌కాల్స్‌పై కాంగ్రెస్ అభ్యర్థులు ఆధారపడ్డారు. తమ నియోజకవర్గంలోని ఓటర్ల సెల్‌నెంబర్లను సేకరించి రోజుకు మూడు నుంచి నాలుగుసార్లు ఫోన్‌కాల్స్‌లో రికార్డ్ వాయిస్ ద్వారా తమకు ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు.

దెబ్బ మీద దెబ్బ..

(మొదటి పేజీ తరువాయి)

పార్టీవీడి కారెక్కుతున్న ప్రతినిధులు..

ఇప్పటికే వేములవాడలో 17వ కౌన్సిలర్ లావణ్య - శ్రీనివాస్, 26వ వార్డు కౌన్సిలర్ ముప్పిడి సునంద - శ్రీనివాస్ గత నెల అక్టోబర్‌లో కేటీఆర్ సమక్షంలో రూరల్ ఎంపీపీ బండ మల్లేష్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపు బాలరాజ్, జిల్లా నాయకులు గజ్జల రమేష్, సిట్టింగ్ ఎమ్మెల్యే రమేష్ బాబు, ఎమ్మెల్యే అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో రుద్రవరం ఎంపీటీసీ సువర్ణ - స్వామీలు బీజేపీని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. రోజురోజుకు పార్టీ క్యాడర్ ఎవరు ఎప్పుడు ఎటు పోతారు తెలియక నియోజకవర్గ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య విభేదాలతో కార్యకర్తలు ఒక్కొక్కరిగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో చేరుతున్నారు. నియోజకవర్గంలో అంతంతమాత్రంగానే ఉన్న ఓటు బ్యాంకు వర్గ విభేదాలతో తూడిచిపెట్టుకుపోతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఎన్నికల పోటాపోటీగా ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నాయి. బీజేపీ 2009, 2010 ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచింది. 2014మాత్రం బీజేపీ నుంచి ఆది శ్రీనివాస్ ఎన్నికల్లో పోటీ చేయగా రెండవ స్థానంలో వచ్చింది. 2018ఎన్నికల్లో డిపాజిట్ గల్లంతై మరల మూడో స్థానంలో నిలిచింది.


వేములవాడలో ఉమాకు వ్యతిరేక పవనాలు

తుల ఉమా బీఆర్ఎస్ కోవర్టు అంటూ ప్రచారం..

సర్వేలు అన్ని వికాస్ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇస్తారని తేల్చాయని, పార్టీ కండువాలు మార్చి ఇతర పార్టీల నుంచి వచ్చిన బీఆర్ఎస్ కో వర్టుగా పనిచేసే వ్యక్తికి టికెట్ కేటాయించారని బీజేపీ నాయకులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. గట్టి పోటీనిచ్చే వ్యక్తిని కాదని కనీసం డిపాజిట్ రాని ఉమకు టికెట్ కేటాయిస్తారా.. గత నెల అక్టోబర్‌లో కేటీఆర్ పర్యటనలో భాగంగా చల్మెడ నివాసంలో నియోజకవర్గ మండల నాయకులతో బీజేపీ నుంచి తుల ఉమకు టికెట్ వస్తుంది. బీసీ బీసీలు కొట్లాడుకుంటే చల్మెడ చాలా సులభంగా బయటపడతారని కథలాపూర్, మేడిపల్లి, భీమవరం మండల బీఆర్ఎస్ నాయకులకు కేటీఆర్ తెలిపినట్లుగానే తుల ఉమకు టికెట్ బీజేపీ అధిష్టానం కేటాయించింది. నియోజకవర్గంలో బీసీ ఓట్లు ఎక్కువగా ఉండడంతో బీసీ ఓట్లు చీల్చి ఆది శ్రీనివాస్ విజయానికి అడ్డుపడేలా ఇది బీఆర్ఎస్, బీజేపీ ఎత్తుగడ అని వేములవాడలో జోరుగా చర్చ జరుగుతోంది. బీజేపీ నిజమైన నాయకులు కార్యకర్తలు, బీఆర్ఎస్‌కు కోవర్టు తుల ఉమా అని ఆరోపిస్తున్నారు. బీజేపీ టికెట్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎలా తెలుసు అంటున్నారు. బీజేపీ క్యాండిడేట్ బీఆర్ఎస్ విజయం వరించేలా ఇది బిజెపి స్కెచ్ అన్నట్లుగా చర్చజరుగుతోంది.

బీజేపీ అభ్యర్థికి దూరంగా క్యాడర్

వికాస్ పోటీలో ఉంటే చల్మెడ విజయం సాధ్యం కాదని, ఇది పక్కా పన్నాగమేనని బీజేపీ కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికే తుల ఉమకు వేములవాడ పట్టణ బీజేపీ నాయకులు ప్రచారంలో దూరంగా ఉంటూ వస్తున్నారు. కొందరు ఆమెతో పని చేయడం ఇష్టం లేక పార్టీలు మారుతున్నారు. వికాస్ గత నాలుగు సంవత్సరాల కాలంగా నియోజకవర్గంలో ప్రతిమ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఉమ కంటే వికాస్‌కు ఓటు బ్యాంక్, ప్రజల్లో జనాదరణ చాలా ఉంది అని, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, జిల్లా అధ్యక్షులు ఉమకు వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వానికి టికెట్ వికాస్‌కు కేటాయించాలని నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటే.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే, బీజేపీకి ఓటు వేస్తే కారు గుర్తుకు ఓటు పడినట్లే అని జోరుగా ప్రచారం జరుగుతున్నదని రాష్ట్ర అగ్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం.



హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నిరసన తెలుపుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు, వేములవాడ నియోజకవర్గ కార్యకర్తలు

ఎస్పీ ఆకస్మి తనిఖీ

నవతెలంగాణ - బోయినిపల్లి : సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గురువారం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక చెక్ పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా వాహన తనిఖీలు చేశారు. వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించండంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచరి ,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడానికి సదస్సులు

రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి ఎన్.ప్రేమలత



నవతెలంగాణ - సిరిసిల్ల : ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడానికి సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా జడ్జి ఎన్ ప్రేమలత తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని న్యాయస్థానం ఆవరణలో గురువారం మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు మార్గదర్శక ప్రకారం గురువారం లీగల్ సర్వీస్ డే సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు ఆమె చెప్పారు. న్యాయ సేవలు అందించడం కోసం ఈ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో చట్టాలపై ప్రజల్లో అవగాహన ఉండేది కాదని ఈ అవగాహన సదస్సులతో ప్రజలకు చట్టాలపై అవగాహన కలుగుతుందన్నారు. జిల్లాలోనే రైతుల కోసం ముస్తాబాద్, కోనరావుపేట మండలాల్లో అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. అక్కడ పారా లీగల్ వాలంటీర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతి కళాశాలలోని ర్యాగింగ్ నిరోధక సంఘాలను ఏర్పరిచి ర్యాగింగ్ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ర్యాగింగ్ మూలంగా బాధిత విద్యార్థులే కాక ఈ నేరానికి పాల్పడిన విద్యార్థులు భవిష్యత్తు అవకాశాలు ప్రమాదంలో పడతాయని, ర్యాగింగ్ ఆకత్యాల నుంచి విద్యార్థి లోకాన్ని కాపాడాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందని సూచించారు. ఉత్తర న్యాయానికి లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని కోరారు. న్యాయ దృష్టిలో అందరూ సమానులేనని, న్యాయానికి గొప్ప బీద అనే తేడా లేదని అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి ముఖ్యంగా ఏ పౌరుడు ఆర్థిక కారణాల మూలంగా మరే ఇతర బలహీనతల మూలంగా న్యాయాన్ని పొందే అవకాశాలను కోల్పోకూడదని ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. లోక్ అదాలత్‌లో ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా మీ కేసులలో తుది పరిష్కారం ఉండవచ్చని, వ్యయ ప్రయాసలు లేని సత్వర న్యాయం పొందాలంటే లోక్ అదాలత్ వ్యవస్థను వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, జిల్లా లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోడి లక్ష్మణ్, కంటి వైద్య నిపుణులు మహేష్, యాదగిరి గౌడ్, న్యాయవాదులు పాల్గొన్నారు.



2018లో వెయ్యి నోట్లు.. ఇప్పుడు 2వేల నోట్లు
ఓట్ల ముందే...
పెద్ద నోట్ల కనుమరుగు

నవతెలంగాణ - సిరిసిల్ల : రాజకీయ పార్టీలు ఎన్నికలను డబ్బులతో ముడిపడే విధంగా మార్చేశాయి. ఓటర్లను మభ్య పెట్టేందుకు డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. తమకు డబ్బులు ఇవ్వలేదని ఓటర్లు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేసే స్థాయికి రాజకీయాలను దిగజార్చారు. ఎన్నికంటేనే డబ్బుతో కూడుకున్న విషయంగా మారింది నాయకులు ఎవరిని ప్రసన్నం చేసుకోవాలన్నా జేబులో చేయి పెట్టి ఎంతో కొంత ముట్టచెప్పాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే గతంలో ఉన్న పెద్ద నోట్లు ప్రస్తుతం కనిపించకపోవడంతో ఆశించిన వారికి చిన్నవే దక్కుతున్నాయి. 2014సాధారణ ఎన్నికల్లో పెద్ద నోటు 1000కనిపించింది. అదే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ నోటు రద్దు కాగా 2000నోటు వచ్చింది. అప్పటి ఎన్నికల్లో నాయకులు తమ జేబుల్లో చేయి పెడితే 2000నోటు బయటకు రావడంతో ఆశించిన వారు పండగ చేసుకునేవారు. పెద్ద నోట్లతో నేతలకు సైతం భారంగా మారింది. అయితే ఇటీవల 2000నోటు రద్దు కావడంతో ఈ ఎన్నికల్లో ఆ నోటు కనిపించడం లేదు. ఎక్కడ చూసినా 500నోట్లే కనిపిస్తున్నాయి. తనిఖీల్లో దొరికిన నోట్ల కట్టల్లోనూ అత్యధికంగా రూ.500నోట్ల కట్టలే కనిపిస్తున్నాయి. పెద్ద నోట్లు రద్దు కావడంతో అన్నీ చిన్న నోట్లే కనిపించడంతో కొంతవరకు ఆర్థిక భారం తగ్గిందని నాయకులు భావిస్తున్నారు. చోటామోటా కార్యకర్తలు మాత్రం పెద్ద నోట్లు కనిపించకపోవడంతో దిగాలుగా ఉన్నారు.

వాహన తనిఖీల్లో రూ.3.5లక్షలు పట్టివేత

నవతెలంగాణ - గంభీరావుపేట : వాహన తనిఖీలో గంభీరావుపేట పోలీసులు రూ.3.50లక్షలు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం రాత్రి మహారాష్ట్ర నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న ఓ కారును పెద్దమ్మ స్టేజ్ చెక్ పోస్ట్ వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేయగా మహారాష్ట్రకు చెందిన రోహిత్ రాజోభం నుంచి రూ.3.50లక్షలు పట్టుకున్నారు. ఈ నగదుకు సంబంధించిన ఎటువంటి పత్రాలు చూపించకపోవడంతో స్వాధీన పరుచుకున్న నగదును జిల్లా ట్రెజరీ కార్యాలయానికి అప్పగించినట్టు ఎస్ఐ మహేష్ తెలిపారు.

నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : నిబద్ధత విధులు నిర్వర్తించాలని టీఎస్ఎస్‌పీ బెటాలియన్ డీజీ ఎంఎస్ సద్గుణీ బెటాలియన్ సిబ్బందికి సూచించారు. బెటాలియన్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బంది ప్రదర్శించిన కవాతును పరిశీలించి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, మీరు చూపించే ధైర్య సాహసాలు పోలీసు వ్యవస్థకు వన్నె తెచ్చే విధంగా ఉండాలన్నారు. దర్బార్ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సమస్యలు తెలుసుకున్నారు. ఇది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ ఎస్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ కమాండెంట్లు జయప్రకాష్ నారాయణ, ఎం.పార్థసారథి రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.శైలజ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసమే సహకార సంఘాలు

నవతెలంగాణ - కోనరావుపేట : రైతు సంక్షేమం కోసం సహకార సంఘాలు ఏర్పడుతున్నాయని రైతు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు జవాజి తిరుపతి గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని నిజామాబాద్ గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సేవా సంఘాన్ని సేవా సంఘం అధ్యక్షులు పురుషోత్తం రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీ ధరలో అందించడానికి ఈ సంఘం ఏర్పాటు చేశామని రైతులు ఉత్పత్తి సంఘాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం డైరెక్టర్లు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను తెలియజేయాలి..

- **రాజన్న సిరిసిల్ల అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ జగదీష్ సొన్‌కర్**



సాధారణ పరిశీలకులకు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : రాజన్న సిరిసిల్ల జిల్లాలో పార్టీలు, అభ్యర్థుల ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్న తనకు తెలియజేయాలని రాజన్న సిరిసిల్ల అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జగదీష్ సొన్‌కర్ కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌కు ముందస్తు సమాచారంతో వచ్చి తనను కలిసి నేరుగా ఫిర్యాదు చేయవచ్చున్నారు. స్వయంగా రాలేని వారు తమ ఫిర్యాదులను మొబైల్ నెంబర్ 8977123147, ల్యాండ్ నెంబర్ 08723-227022కు ఫోన్ చేసి చెప్పవచ్చని చెప్పారు. గురువారం జిల్లాకు వచ్చిన సాధారణ పరిశీలకులకు సిరిసిల్ల పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం సాధారణ పరిశీలకులు డాక్టర్ జగదీష్ సొన్‌కర్‌తో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్,అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మధు సూదన్‌లు గెస్ట్ హౌస్‌లో భేటీ అయ్యారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సాధారణ పరిశీలకులకు వివరించారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ జగదీష్ సొన్‌కర్‌కు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మధు సూదన్‌లు పాల్గొన్నారు.

ఎన్నికల సందర్భంగా ఎక్సైజ్ శాఖ గట్టి నిఘా

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట: అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎక్సైజ్‌శాఖ ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ నేరాలు జరగకుండా ఉండాలని గట్టి నిఘా ఉంచామని ఎక్సైజ్ సిఐ ఎంపిఆర్ చంద్రశేఖర్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ నాటుసారాయి తయారు, రవాణా, సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చేవారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వాహనాల తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సహకారంతో నిఘా తీవ్రతరం చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నుంచి ఇప్పటి వరకు నూట ఆరు కేసులు నమోదు చేసి 16715 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 73 లీటర్ల నాటు సారాయి , 75 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. బెల్లం 277కిలోలు పట్టుకున్నామన్నారు. వీటి విలువ రూ. 1838052 వరకు ఉంటుందన్నారు. 218 మందిని బైండోవర్ చేశామని ఎక్సైజ్ సిఐ ఎంపిఆర్ చంద్రశేఖర్ తెలిపారు.

వాలీబాల్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి

నవతెలంగాణ - చందుర్తి

మండలంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థి వేణు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. కాగా గురువారం కళాశాల అధ్యాపక బృందం వేణును అభినందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి.మల్లేశ్ మాట్లాడుతూ ఇటీవల జగిత్యాల జిల్లా కొడిమ్యాలలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో చందుర్తి ప్రభుత్వ కళాశాల విద్యార్థి సర్పన్ వేణు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్టు తెలిపారు. వేణు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడం హర్షనీయమన్నారు.




ఇవి మీ తలరాత మీరే రాసుకునే ఎన్నికలు

చుట్టపుచూపుగా వచ్చేవారి మాటలు నమ్మొద్దు : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ - సిరిసిల్ల : ఎన్నికలు మీ తలరాత మీరు రాసుకునే ఎన్నికలని తెలంగాణలో కేసీఆర్ గొంతు నొక్కి బొంద పెట్టాలనే ఎజెండాతో రాహుల్ గాంధీ, నరేంద్ర మోడీ దండయాత్ర చేస్తున్నారని, ఢిల్లీ నుంచి చుట్టపు చూపుగా వచ్చి వెళ్లే వారి మాటలు నమ్మవద్దని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకనాటి కాకతీయ సామ్రాజ్యం కర్ణాటకకు సామంత రాజ్యంగా కావాలా.. కరెంటు కావాలా.. కాంగ్రెస్ కావాలా..? నీళ్ళు కావాలా కన్నీళ్లు కావాలా...? కేసీఆర్ స్కీములు కావాలా.. కాంగ్రెస్ స్కాములు కావాలా? ఆలోచించండని కేటీఆర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 55ఏండ్లు అధికారం ఇచ్చినా ఏమీ చేయని కాంగ్రెస్‌కు ఓటు వేస్తారా..? సిరిసిల్లను సంక్షేమంతోపాటు అభివృద్ధి చేసిన తనను గెలిపిస్తారా ఆలోచించాలని కోరారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ ఎన్నడూ కుల రాజకీయాలు, మత విద్వంసాలకు తెర తీయలేదని, ఇప్పుడు కుల, మత పిచ్చి గాల్లను ఓటు వేసి గెలిపించి వాటికి తావివ్వొద్దామా ఆలోచించాలని కోరారు. రాజకీయంగా జన్మనిచ్చి రాష్ట్రంలో, దేశంలో, విదేశాల్లో గుర్తింపు నిచ్చింది సిరిసిల్ల అని, సిరిసిల్ల ప్రజల ప్రజా ప్రతినిధిగా చెప్పుకోవడానికి గర్వ పడుతున్నానన్నారు. 15 ఏండ్లగా అవినీతి రహితంగా పని చేసి, సిరిసిల్ల ముఖ చిత్రం మార్చామన్నారు. ఐదవ సారి నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల అభ్యర్థుల గెలుపు కోసం తిరుగుతున్నానని, గడప గడపకు తిరగక పోయినా ఇంటింటికి ప్రగతి నివేదిక పంపుతున్నానని, గులాబీ దండు నాకు అండగా ఉందని గౌరవ ప్రదమైన మెజారిటీతో గెలిపిస్తారని నమ్ముతున్నానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తప్పు చేసి 55ఏండ్లు బాధపడ్డామని, మళ్లీ తప్పు చేస్తే 50ఏండ్లు బాధపడవలసి వస్తుందన్నారు. ప్రలోభాలకు లొంగి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ ఢిల్లీ మోచేతి నీళ్ల తాగే పరిస్థితి వస్తుందన్నారు. సిరిసిల్ల ప్రజలు చైతన్య వంతమైన ప్రజలని, సిరిసిల్ల ప్రజల కోసం పనిచేసిన తనను భారీ మెజారిటీతో గెలిపిస్తారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాఫ్సాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, టెక్స్‌టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, మున్సిపల్ చైర్ పర్సన్ కళ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం నరసయ్య, దరువు ఎల్లం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరిదాస్‌నగర్, పదిర గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం డిఆర్‌డివో శ్రీనివాస్ పరిశీలించారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు, పుస్తక నిర్వహణ, కొనుగోలు వివరాలు, ట్యాబ్ డేటా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సెంటర్ ఇంచార్జీ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. డిఆర్‌డివో వెంట డిపిఎం మార్కెటింగ్ పాపారావు, ఏపిఎం మార్కెటింగ్ శ్రీనివాస్, సిసి అండ్ సెంటర్ ఇంచార్జీస్ సుదర్శన్, వెంటకరమణ, బుక్ కీపర్లు, కమిటీ సభ్యులు, రైతులు ఉన్నారు.

c
m
y
k

అభివృద్ధి చేశాను.. ఆశీర్వదించండి

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

నవతెలంగాణ - గన్నేరువరం

తెలంగాణ వచ్చాక గ్రామాల రూపు రేఖలు మారాయని, ఎమ్మెల్యేగా అభివృద్ధి చేశాను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని గుండ్లపల్లి, చీమలకుంటపల్లి గ్రామాలలో రోడ్డు షోలో మాట్లాడారు. కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గునుకుల కొండాపూర్ గ్రామానికి ఒక కోటి రూపాయల నిధులతో పనులు చేశామని ఎంపీటీసీ గుడెళ్లి ఆంజనేయులు తెలిపారు. మాజీ సర్పంచ్ సుదగొని మల్లేశం మాట్లాడుతూ పోచమ్మ గుడి, సీసీ రోడ్లు, ఇతర పనులు చేశామన్నారు. 50 ఎండ్లలో అభివృద్ధి చేయని కాంగ్రెస్ చెప్పే మాయమాటలు నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంప వెంకన్న, జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, గుడేళ్లి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సుదగొని మల్లేశం, అడ్వకేట్ నాగరాజు, గడ్డం నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు తాల్లపల్లి రవికుమార్



గౌడ్, ఉపసర్పంచ్ హన్మండ్ల పద్మయాదగిరి, నాయకులు న్యాలపట్ల శంకర్,పుల్లెల లక్ష్మణ్, సుదగొని సాయి తేజ, సుదగొని లక్ష్మణ్, కుసుంభ నవీన, సర్పంచులు, ఎంపీటీసీలు, నరసయ్య, చింతల రవి, నాగరాజు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలం ఏకమయ్యాం

కరీంనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

నేడు నామినేషన్.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ కాంగ్రెస్ పార్టీలో నాయకలు, కార్యకర్తలు అందరూ ఏకతాటిపైకి వచ్చారని.. వారి ఆశీస్సులు ప్రజా ఆశీర్వాదంతో కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ దీమా వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజల పార్టీ, ఎవరైనా ఎమ్మెల్యే టికెట్లు ఆశించే అవకాశం ఉందన్నారు. అలాంటి పార్టీలో సీటు ఆశించిన వారిలో చిన్నపాటి మనస్పర్థలు వచ్చినా కాంగ్రెస్‌లో ఉన్నవారంతా ఒకే కుటుంబం అన్నారు. అధిష్టానం టికెట్ కేటాయించిందని, అందుకు అనుగుణంగా గెలుపే లక్ష్యంగా పనిచేసే సంప్రదాయం కాంగ్రెస్ అభ్యర్థులకు ఉందన్నారు. మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్‌కు చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. నియోజకవర్గంలో మంత్రికి ఉన్న భూముల వద్దనే అభివృద్ధి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన 6గ్యారంటీలతో అధికారంలోకి వస్తామన్నారు. తన ఎదుగుదలను జీర్ణంచుకోలేని కొందరు తనపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. తనపై మంత్రి అసత్యపు మాటాలు మాట్లాడుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికలు బలవంతుడికి బలహీనుడికి జరుగుతున్న మధ్య పోరు అన్నారు. నేడు పద్మనాయక కల్యాణ మండపం నుంచి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేస్తానని.. ప్రజలు, పార్టీ శ్రేణులు ఆశీర్వదించాలన్నారు. సమావేశంలో అనంతరం మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి మస్తాన్ అలీ, నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, నాయకులు వైద్యుల అంజనీకుమార్, పడాల రాహుల్, కొరవి అరుణ్‌కుమార్, శ్రవణ్‌నాయక్, ఎస్ఏ.మోసిన్, బడుగు మోహన్, కంకణాల అనిల్‌కమార్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు

నవతెలంగాణ - జమ్మికుంట : ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ హుజురాబాద్ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని వావిలాల, నగరం, నాగారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆ వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, మొలుగూరి సదయ్య, తుమ్మేటి సమ్మిరెడ్డి, సజ్జు, ఇమ్రాన్, కసుబోసుల వెంకన్న, రాజేశ్వరరావు, సదానందం పాల్గొన్నారు.

నాణ్యతలేని చెక్ డ్యాములు కొట్టుకుపోయాయి

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామ మానేరు ప్రాంతంలో 40కోట్ల రూపాయల వ్యయంతో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఆరు చెక్ డ్యాంలు నాణ్యత లేకపోవడంతో వరదలకు కొట్టుకుపోయాయని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆరోపించారు. గురువారం వావిలాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకుల అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పెట్రేగిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

సిద్ధార్థ విద్యాసంస్థలలో దీపావళి వేడుకలు

నవతెలంగాణ - కరీంనగర్



స్థానిక మంకమ్మతోట, భగత్‌నగర్, విద్యానగర్‌లోని సిద్ధార్థ విద్యాసంస్థలలో దీపావళి వేడుకలు నిర్వహించారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, పూజలు నిర్వహించారు. అందంగా అలంకరించిన వాటిని ఎంపిక చేసి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ - చొప్పదండి



రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పరిపాలనను సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత జీవన్‌రెడ్డి అన్నారు. చొప్పదండిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం నామినేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ చొప్పదండి ప్రాంతంతో తనకు మంచి సంబంధం ఉందన్నారు. తాను పుట్టి పెరిగిన గ్రామం మునుపు ఈ నియోజకవర్గంలోనే ఉండేదని, తనకు కూడా ఈ ప్రాంత అభివృద్ధిపై బాధ్యత కలిగి ఉందన్నారు. రెండుసార్లు ఓడిపోయినా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పోరాటం చేస్తున్న మేడిపల్లి సత్యంను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రెండుసార్లు ఓటమి చెందిన అధైర్య పడలేదన్నారు. ఈ ప్రాంత ప్రజల పట్ల నమ్మకంతో మమేకమై నియోజకవర్గానికి సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు.

వెలుగులు నింపే దీపావళి : అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్ :



దీపావళి పండుగ వెలుగులు నింపేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో 'స్వచ్ఛ్ దీపావళి' పేరుతో ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి పెద్ద ఎత్తు ప్రజల, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్నికల కార్యాలయానికి వెళ్లారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి ప్రఫుల్ దేశాయికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి, కొండగట్టు ఆలయ డైరెక్టర్ పుల్కం నరసయ్య, మాజీ ఎంపీటీసీ బండపల్లి యాదగిరి ఉన్నారు.

ఘనంగా కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రసమయి

నవతెలంగాణ - తిమ్మాపూర్



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు రావుల రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు బోయిని కొమురయ్య, మీసాల అంజయ్య, వడ్లూరి శంకర్, మామిడి సతీష్ కుమార్, ఎంపీటీసీలు కొత్త తిరుపతిరెడ్డి, పద్మ, పుప్పాల కనకయ్య, ఉపసర్పంచ్‌లు పొన్నం అనిల్‌గౌడ్, మడుపు శ్రీనివాస్‌రెడ్డి, బేతి శ్రీనివాస్‌రెడ్డి, బుడిగే పర్శరాములుగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పారునంది జలపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా సహాయ కార్యదర్శి కోయాడ మురళి, నియోజవర్గ అధ్యక్షుడు గంగిపల్లి సంపత్, నాయకులు దుర్గం అశోక్, నగునూరి వంశీ, తూర్పటి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి మంత్రి గంగుల నామినేషన్



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి గంగుల కమలాకర్ గురువారం రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 11.30గంటలకు నగరంలోని దేవాలయంలో నామినేషన్ పత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకొని అక్కడ నుంచి నేరుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్వో కె.మహేశ్వర్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. వాటిని పరిశీలించిన ఆర్వో అన్ని సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించి, ఎన్నికల ప్రవర్తన నియమావళి, పాటించాల్సిన సూచనల కరదీపికలు మంత్రి గంగులకు అందజేశారు.

బీఎస్పీకి ఓటు వేసి గెలిపించాలి

హుజురాబాద్ అభ్యర్థి పల్లె ప్రశాంత్‌గౌడ్

నవతెలంగాణ - జమ్మికుంట : బీఎస్పీకి ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆ పార్టీ హుజురాబాద్ అభ్యర్థి పల్లె ప్రశాంత్‌గౌడ్ అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణం నుండి హుజురాబాద్ వరకు భారీ బైక్ ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వాసాల రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో 500 మంది చేరిక.

నవతెలంగాణ - గన్నేరువరం : మోసపూరిత కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని చీమలకుంటపల్లి, గోపాలపూర్, గన్నేరువరం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో సుమారు 500మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. గన్నేరువరం గొర్ల, మేకల పెంపకం దారుల జిల్లా ఉపాధ్యక్షుడు జిల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు మీసం రాములు, చీమలకుంటపల్లిలో తెలంగాణ ఉద్యమ నాయకులు న్యాయవాది తుమ్మ ప్రభాకర్, రాజు, మాశం నాగరాజుతో పాటు పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముసుకు ఉపేందర్‌రెడ్డి, నాయకులు కొమ్మెర రవీందర్‌రెడ్డి, అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, తుమ్మ చందు, గోపాట రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

నవతెలంగాణ - జమ్మికుంట : మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి వెంకన్న అనే వ్యక్తి అక్రమంగా రవాణా చేస్తున్న 3.6 లీటర్ల మద్యం బాటిళ్లను, టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్టు జమ్మికుంట ఎక్సైజ్ సీఐ ఎండి.అక్బర్ హుస్సేన్ తెలిపారు. వీటి విలువ 28960 రూపాయలు ఉంటుందన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు రమాదేవి, కబీర్దాస్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, కానిస్టేబుల్స్ పెద్దన్న, మహేష్, పద్మావతి ఉన్నారు.

త్రిముఖ పోరులో గెలుపెవరిది ?

గెలుపుపై ఎవరి అంచనాలు వారివే...







నవతెలంగాణ ఇబ్రహీంపట్నం:
ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నుంచి కోరుట్ల నియోజకవర్గంలో ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉండడంతో నియోజకవర్గంలో పోరు ఆసక్తిగా మారింది.ఈ త్రిముఖ పోరులో ఎవరు గెలుస్తారో.. ఎవరు ఓడుతారో అని ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే ముగ్గురూ అభ్యర్థులు మాత్రం విజయంపై ధీమాలో ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నియోజకవర్గంలో తనదైన శైలిలో వైద్య వృత్తితో ఎంతోమందికి సేవ చేస్తూ తన ఉనికిని చాటుకుంటున్నాడు. అంతేకాకుండా వైద్య పరంగా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించి వారి మన్ననలను పొందుతున్నారు. అంతేకాకుండా కోరుట్ల నియోజకవర్గంలో తన తండ్రి ఎమ్మెల్యే కావడంతో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఈసారి నన్ను గెలిపిస్తే వైద్య వృత్తి తో పాటు ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇస్తు ప్రచారం నిర్వహిస్తున్నాడు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు తనయుడు జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో ఉన్నాడు. గత కొన్ని పర్యాయాలు శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలు అవుతూ వస్తున్నారు. ఈ సారి కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలనే బలమైన సంకల్పంతో ఉన్నారు. గత కొన్ని పర్యాయాలు ఓడిపోవడంతో ప్రజలు సానుభూతిని చూపుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ గెలుపు కోసం శ్రమిస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బరిలో నిలిచారు. బీజేపీ ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేసిందని చెబుతూ ప్రజల్లోకి వెళ్తున్నారు ఎలాగైనా కోరుట్లలో బీజేపీ జెండా ఎగురవేయాలని దృఢ నిశ్చయంఈతో ముందుకు సాగుతున్నారు. త్రిముఖ పోరులో ఎవరు గెలుస్తారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

తపాల శాఖ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-మల్లాపూర్:
మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ దురిశెట్టి రాజేశం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్ష యోజన అటల్ పెన్షన్ యోజన బేటి బచావో బేటి పడావో జీవనజ్యోతి భీమా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి విష్ణువర్ధన్ రాజు, దువ్వ నవీన్ కొండ గణేష్ నాగ శీను వీరబత్తిని శ్రీనివాస్,అంజన్న, నరేష్, భూమానందం రాకేష్ కైలాసపతి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలి

డీసీవో సత్యనారాయణ

నవతెలంగాణ-మల్లాపూర్:
గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల డీసీవో సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సెక్రటరీ నీరటి సురేందర్, ప్యాక్స్ సెక్రటరీ పాదం భూమేష్ తదితరులు ఉన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీవో

సంజయ్ కుమార్ నామినేషన్

నవ తెలంగాణ-జగిత్యాల టౌన్
జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గురువారం నామి నేషన్ దాఖలు చేశారు. అంతకుముందు సతీసమేతంగా ఎమ్మెల్యే మండలంలోని అంబర్‌పేట వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కండేయ దేవాలయంలో కలిసి పూజలు నిర్వహించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్సీ ఎల్ రమణ, రాజేశం గౌడ్‌తో కలిసి జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

వడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను గెలిపించండి

మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు

నవతెలంగాణ -పెగడపల్లి:
అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఆశీర్వదించి గెలిపించాలని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని సుద్దపెల్లి గ్రామంలో గురువారం మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లను నాయకులతో కలిసి గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో టీపీసీసీ మహిళా కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, సర్పంచ్‌లు ఈరెల్లి శంకర్, ఇస్లావత్ రవి నాయక్, ఎంపీటీసీ సింగసాని విజయలక్ష్మి స్వామి,తదితరులు పాల్గొన్నారు.



సుద్దపల్లిలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

- మహిళల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తాం
- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి

నవ తెలంగాణ-జగిత్యాల టౌన్
కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందిస్తామని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి అన్నారు. మూడు నియోజవర్గాల్లోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీలో ఉన్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తాటిపర్తి జీవన్‌రెడ్డి, జువ్వాడి నర్సింగరావులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు ఇంటింటా అమలు చేస్తామని అన్నారు. మహిళాల సంరక్షణ కోసం చర్యలు చేపడుతామని అన్నారు. అన్నివర్గాలతో పాటు నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత, మహిళలు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపి చేతి గుర్తుకు ఓటువేసి అభ్యర్థులను ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించాలని శోభారాణి ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో జగిత్యాలకు చెందిన ప్రముఖ వైద్యుడు గురువారెడ్డి, రేచపల్లి మాజీ ఎంపీటీసీ ఇబ్రహీం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంజయ్‌కి చిందు హక్కుల పోరాట సమితి మద్దతు



ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతున్న చిందుహక్కుల పోరాట సమితి నాయకులు

నవ తెలంగాణ-జగిత్యాల టౌన్
తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి తమ సంపూర్ణ మద్దతును బీఆర్ఎస్ జగిత్యాల అభ్యర్థి డా॥సంజయ్ కుమార్‌కు ప్రకటించారు. గురువారం డా॥ సంజయ్ కుమార్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం మధు తమ మద్దతును ప్రకటించారు. జగిత్యాల నియోజకవర్గంలోని చిందు కులస్తులందరు బీఆర్ఎస్‌కు మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల అధ్యక్షుడు గడ్డం అంజయ్య, మండల కోశాధికారి గడ్డం శంకర్, మండల ఉపాధ్యక్షుడు వైకుంఠం, సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు గడ్డంవిష్ణు, అంజయ్యలు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ నామినేషన్

- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు,అభిమానులు
- గులాబీ మాయమైన రహదారులు
- రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేసిన కొప్పుల



నామినేషన్ దాఖలు చేస్తున్న కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-ధర్మపురి
ధర్మపురి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కొప్పుల నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ గ్రామాల నుంచి భారీ ఎత్తున్న కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. సుమారు 15 వేల మందితో డప్పు చప్పుళ్లతో రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలు అందజేశారు. ర్యాలీ పరిసర ప్రాంతాలు గులాబీమయంగా మారాయి. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని అన్నారు. పార్టీలకతీతంగా నా దగ్గరికి ప్రతి ఒక్కరికి సహాయం చేశానని గుర్తు చేశారు. కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి సహాయ సహకారాలు అందించామని ఆయన తెలిపారు. అభివృద్ధి చేసిన తనను ప్రజలు అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, జడ్పీటీసీలు బాదినేని రాజేందర్, పుస్కూరి పద్మజ, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగి సత్తేమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు జువ్వాడి పరామర్శ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం:



ఇబ్రహీంపట్నం మండలంలోని యమపూర్‌లో ఇటీవలే మరణించిన పుప్పాల రాజన్న, చెదలు రాజు కుటుంబాలను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. ఆయన వెంట స్థానిక నాయకులు గడ్డం శంకర్ దేవరెడ్డి, క్యాతం తిరుపతి, దామెర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సంజయ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం
కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్,కొజన్ కొత్తూరు, గ్రామాలలో గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. అభివృద్ధి చేసిన వారిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్య నారాయణ, దశరథ్ రెడ్డి, సర్పంచ్‌లు ఆవుల మహేష్, దాసరి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

కొప్పుల గెలుపు కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -ఎండపల్లి



కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని ఎండపల్లి మండల బీ ఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం, కోటి లింగాల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ చొప్పదండి బుచ్చిలింగం, గౌరి చిరంజీవి, గంధం రవి, ముంజ మొగిలి పాల్గొన్నారు.

నవతెలంగాణ 6
పెద్దపల్లి
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మంథని


సూరయ్యపల్లిలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం సూరయ్యపల్లి, కాకర్లపల్లి, మైదుపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని కలుస్తూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. శ్రీధర్‌బాబును అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, జిల్లా కార్యదర్శి జనగామ నర్సింగ రావు, బీసీ మండల అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, కర్ణకృష్ణ, కూడుదుల వెంకన్నలు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన చల్లా నారాయణరెడ్డి

నవతెలంగాణ-మంథని


రిటర్నింగ్ అధికారికి పత్రాలను అందజేస్తున్న చల్లా నారాయణరెడ్డి

మంథని నియోజక వర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. మద్దతుగా వచ్చిన కార్యకర్తలతో పాటు చల్లా నారాయణరెడ్డి ఆయన సతీమణి చల్లా సుజాతతో కలిసి నామినేషన్ వేశారు. తనకు అవకాశం ఇచ్చిన బీఎస్పీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

రిటర్నింగ్ అధికారి కార్యాలయ పరిశీలన

నవతెలంగాణ-మంథని



మంథని అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని గురువారం ఎన్నికల పరిశీలకులు సీఎన్ శ్రీధర్ సందర్శించి పరిశీలించారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి వి.హనుమ నాయక్, మంథని తహసీల్దార్ డి.రాజయ్యలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఓదెల:


పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

ఓదెల మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు వంద మందికి పైగా మాజీ శాసన సభ్యుడు బిరుదు రాజమల్లు,పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సకాలంలో ధాన్యం కొనుగోలుచేయాలి

అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

నవతెలంగాణ-జూలపల్లి


ధాన్యం తూకం వేస్తున్న అదనపు కలెక్టర్

రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఆయనజూలపల్లి మండలంలో పర్యటించి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ వానాకాలం 2023 సీజన్‌కు సంబంధించి గ్రేడ్‌ఏ రకం ధాన్యానికి 2203 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2183 రూపాయలు ధర నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించడానికి ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్‌అధికారి ప్రవీణ్‌రెడ్డి, వ్యవసాయ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వరి పంట మద్దతు ధర గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

నవ తెలంగాణ- పెద్దపల్లి


మద్దతు ధర గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

జిల్లాలో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి వరి పంట మద్దతు ధర గోడ పత్రికను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వానాకాలం సీజన్ కు సంబంధించి రైతులు పండించిన ధాన్యాన్ని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2183 రూపాయలు ధర నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటకు మద్దతు ధర పొందడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయండి

కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్


మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:

గోదావరిఖనిలో శనివారం జరిగే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. గోదావరిఖని దుర్గా నగర్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీపీఎల్ ప్లాంటు పునర్నిర్మాణం చేపడుతామని అన్నారు. స్థానికంగా ఉన్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు చెల్లిస్తామని తెలిపారు. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెరవేరుస్తామని అన్నారు. సింగరేణిలో పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు 250గజాల స్థలం కేటాయిస్తామని తెలిపారు. ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో మోసపోయిన నిరుద్యోగు లకు పూర్తిగా డబ్బులు ఇప్పించి న్యాయం చేస్తానని అన్నారు. బొందల గడ్డగా మారిన రామగుండం ప్రాం తాన్ని స్మార్ట్ సిటీగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ సారి ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి ప్రకాశ్, గట్ల రమేష్, తిప్పారపు శ్రీనివాస్, పెండ్యాల మహేష్, మారెల్లి రాజిరెడ్డి తదితరులున్నారు.

ఒక అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తా

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష

సుల్తానాబాద్-నవ తెలంగాణ


ప్రచారంలో పాల్గొన్న దాసరి ఉష

ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష అన్నారు. గురువారం సుల్తానాబాద్ పట్టణం 15వ వార్డ్ పూసాల రోడ్‌లో మన ఊరు-మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష హాజరై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బీఆర్ఎస్, కాంగ్రెస్, ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలకు వివరించారు. దాసరి ఉష మాట్లాడుతూ పదేళ్లలో దోచుకున్న ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు పెట్టి అధికారం దక్కించుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం సుల్తానాబాద్ పట్టణానికి చెందిన పలువురు యువకులు, మహిళలు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేష్ పటేల్ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్, మండల కోశాధికారి అల్లెపు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు తోట మధులు పాల్గొన్నారు.

డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని

జయప్రదం చేయండి

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

దళితుల రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు, దీనిని జిల్లాలోని దళితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కందుకూరి రాజారత్నం, రాష్ట్ర సమితి సభ్యుడు మద్దెల దినేష్, నగర కార్యదర్శి ఏ్రాల రాజయ్యలు కోరారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ వద్ద ఛలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తైనా అట్టడుగు వర్గాలకు చెందిన దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ, వెనుక బడిన తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు దరి చేరకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అణగదొక్కుతూ రాజ్యాంగ హక్కుల పై దాడి చేస్తుందని ఆయన విమర్శించారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కేంద్రం చూస్తుందని ఆయన ఆరోపించారు. దళితులపై దాడులను అరికట్టేందుకు, రాజ్యాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ ఆఖిల భారత కమిటీల పిలుపులో భాగంగా కోటి సంతకాలను రాష్ట్రపతికి ఇవ్వడానికి డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్, సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు వై.లెనిన్, శనగల శ్రీనివాస్, జనగామ జగదీశ్వర్‌తో పాటు ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కారెక్కిన తమ్ముళ్లు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

మంథని: మంథని

గురువారం మంథనికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు మెండే రాజయ్య, మెండే లక్ష్మి, బడుగు మహేష్, మట్ట శంకర్,మంథని సమ్మయ్యతో పాటు పలువురు నాయకులు సైకిల్ దిగి కారెక్కారు. వారికి పుట్ట కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రెండు రోజుల క్రితం మంథనిలో జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సమక్షంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదాటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు.

ఆశీర్వదించి..ఎమ్మెల్యేగా గెలిపించండి

నాగినేని జగదీశ్వరరావు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వర్ రావు

మంథని: మంథని

అసెంబ్లీ నియోజకవర్గం స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న నన్ను నియోజకవర్గంలోని ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుడినైన తనకు దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రజల సమస్యలు కూడా తెలుసునన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.

బీఎస్పీలో భారీగా చేరికలు


బీఎస్పీ చేరిన మహిళలు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామం, పెద్దపల్లి పట్టణం 35వ, 19వ వార్డు, నుండి దాదాపు 150 మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బీఎస్పీలో చేరగా వారికి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఉష మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు బీఎస్పీవైపే ఉన్నారన్నారు.రోజురోజుకు వందల సంఖ్యలో పెద్దపల్లి నలుమూలల నుండి చేరికలు జరుగుతున్నాయని, పెద్దపల్లి లో నీలి జెండా ఎగరవేస్తామన్నారు. బీఎస్పీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేసి అగ్రవర్ణ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంఛార్జి మొలుమూరు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు రామీల్ల శారద, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ, మహిళా కో కన్వీనర్ కుక్క కమల, బీఎస్పీ నాయకులు 12వ వార్డు మాజీ కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్, మామిడిపల్లి కాంతయ్య, బొంకూరి సాగర్, బొంకూరి అన్వేష్, తదితరలు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ 7
పెద్దపల్లి
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

పాపమని ఓటేస్తే.. పది తరాలకు తరగని ఆస్తులు కూడబెట్టాడు

▶ రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:
గత ఎన్నికల్లో పాపమని ఓటు వేసినం దుకు పదితరాల తరగని ఆస్తులను ప్రస్తుత ఎమ్మెల్యే సంపాదించుకున్నాడని మాజీ ఎమ్మెల్యే రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 28,41వ డివిజన్లలో నాయకులు జన గామ రాయలింగు, పిట్టల కొమురయ్య, రాధ, బూడిద రవి, సునీల్ రాకేష్ అధ్యక్షతన విద్యానగర్, లెనిన్ నగర్, హను మాన్ నగర్,గాంధీనగర్‌లలో గురువారం సోమారపు సత్యనా రాయణ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన


మాట్లాడుతున్న సోమారపు సత్యనారాయణ

మాట్లాడుతూ కొత్తగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారానికి వస్తున్నాడని, అతనికి ఓటు వేస్తే వెళ్లి హైదరాబాద్ లో ఉంటాడని, కనీసం ప్రజలకు అందుబా టులో కూడా ఉండడని అన్నారు. ప్రజలు ఓటు వేసే ముందు ఏ నాయకుడు మనకు అందుబాటులో ఉంటాడు... ఎవరితో అభివృద్ధి జరుగుతుందో ఆలోచన చేయాలన్నారు. తాను స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానని, మళ్లీ మీ ఆశీర్వాదం కోసం మీ ముందుకు వస్తున్నానని, మీ అందరి ఆదరణ ప్రేమతో తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ, కోదాటి ప్రవీణ్, వడ్లూరి రవి, రవి నాయక్, మామిడాల చంద్రయ్య, రాజేష్, తదితరులున్నారు.

గుడుంబా పట్టివేత, బైక్ సీజ్

బెల్ట్ షాపులపై కేసు

నవతెలంగాణ-గోదావరిఖని:
అంతర్గాం మండలం బ్రాహ్మ ణపల్లి తండా నుంచి ఎన్టీపీసీ కాలనీ రామగుండంకు నాటు సారాయి తరలిస్తున్న ద్విచక్ర వాహనాన్ని రామ గుండం ఎక్సైజ్ పోలీసులు పట్టుకు న్నారు. 12 లీటర్ల గుడుం బాను, ద్విచక్రవాహ నాన్ని (హీరో హోండా సిడి100) సీజ్ చేసి నిందితుడు సంపత్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు రామగుండం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సుంకరి రమేష్ తెలిపారు.అతను ఇచ్చిన సమాచారం మేరకు గుడుంబా తయారు చేసే బ్రాహ్మణపల్లి తండా అటవీ ప్రాంతంలో దాడులు జరిపి 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, 350 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు రామగుండం రమేష్ తెలిపారు.ఈ దాడులలో ఎస్సైలు దారద, విజయభాస్కర్, సిబ్బంది ఖదీర్, ప్రసాద్,తిరుపతి, రాజు పాల్గొన్నారు.


పట్టుకున్న గుడుంబా

రాజ్‌ఠాకూర్ నామినేషన్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ గురువారం ఎన్టీపీసీలోని ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రా లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీకి అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లా డుతూ రామగుండం నియోజ కవర్గ ప్రజల ఆశీర్వాదాలతో నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు. అరాచక పాలన, దోపిడి పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. ఈ ప్రాంత బిడ్డగా ఈ నగరాన్ని మహా నగరంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.


నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న మక్కాన్‌సింగ్

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, కమాన్‌పూర్ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్యతోపాటు తదితరులున్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్టమధు

ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ నేతల ప్రచారం

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం శాత్రాజ్‌పల్లి గ్రామంలో 6 గ్యారంటీలపై ఇంటింటికి వివరిస్తూ కాంగ్రెస్ నేతలు గురు వారం ప్రచారం నిర్వ హించారు. రాష్ట్రం లోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలం గాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇస్తూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావు, పారుపల్లి ఉపసర్పంచ్ చొప్పరి అంజయ్య, మాజీ సర్పంచ్ చొప్పరి సంపత్, ముత్తారం మాజీ సర్పంచ్ రాపల్లి రామన్నలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎస్సీల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
ఎస్సీల సంక్షేమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కాంగ్రెస్ అనుబంధ ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్ ఆరోపించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళిత ద్రోహి అని అన్నారు. దళితులపై అఘాయిత్యాలు పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణలో బీ ఆర్ ఎస్ పాలనలో 12,643 మంది దళితులపై అఘాయిత్యాలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో దళితులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.సమావేశంలో నాయకులు ఊట్ల వరప్రదీప్, నాతరి దేవేందర్, చిలుక రాజేశం, మాటూరి నర్సయ్య, నాతరి శంకర్, ఆరేపల్లి హేమన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

గురువారం రోజు 12 నామినేషన్ల స్వీకరణ

రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ



నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో గురు వారం రోజు 12 నామినేషన్లు స్వీకరించినట్లు రామ గుండం రిటర్నింగ్ అధికారి (ఆర్వో) జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. రామ గుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్, (కాంగ్రెస్) శీలం శ్రీనివాస్ భారతీయ స్వదేశీ కాంగ్రెస్, కందుల సంధ్యారాణి (బీజేపీ) కోరుకంటి చందర్ (బీఆర్ఎస్) గొర్రె రమేష్ తెలంగాణ లేబర్ పార్టీ తరుపున, స్వతంత్ర అభ్యర్థు లుగా పెద్దపల్లి సందీప్, కాంపల్లి రాఘుబాబు,నీరటి శంకర్, సోమారపు సత్యనారాయణ, ఎండి.షాకీర్ బాబా, నామినేషన్‌లు దాఖలు చేయగా మొత్తంగా గురువారం 12 నామినేషన్‌లు స్వీకరించడం జరిగిందని ఆర్వో తెలిపారు.

ముత్తారంలో బీఆర్ఎస్ నేతల ప్రచారం

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు గురువారం ప్రచారం నిర్వ హించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాలను, గతంలో ఎమ్మెల్యేగా, ప్రస్తుతం పెద్దపల్లి జడ్పీ చైర్మన్‌గా పుట్ట మధుకర్ మంథని నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మంథనిలో ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్‌ను కారు గుర్తుకు ఓటు వేసిభారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముత్తారం గ్రామ ఉపసర్పంచ్ దేవనూరి సతీష్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, మండలం బీసీ సెల్ అధ్యక్షుడు చల్లా సమ్ము య్య, వార్డ్ సభ్యులు అమ్ము కుమార్, బేదసంపత్, మల్యాల శంకర్, తూటి లక్ష్మణ్, అనుము చంద్రు, సిద్ద శ్రీను, ఇనుముల కుమార్, ఇనుముల శ్రీనివాస్, రాగుల రవీందర్, ముత్తారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామగుండం ప్రజల కోసం చివరి శ్వాసవరకు సేవ చేస్తా

▶ రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం ప్రజలే నాకు సర్వస్వమని, ఈ ప్రాంత ప్రజలకు తన చివరి శ్వాస వరకు సేవ చేస్తానని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఎమ్మెల్యే తన నివాసంలో తల్లి లక్ష్మీ ఆశీస్సులు తీసుకుని వేలాది మంది బీఆర్ఎస్ శ్రేణు లు, ప్రజలు అభిమానులతో నామినేషన్ వేసేం దుకు ర్యాలీగా బయలుదేరారు. గోదావరిఖని జవహర్‌లాల్ స్టేడియంలో నామినేషన్ మహో త్సవం ఆశీర్వాద సభలో ఎమ్మెల్యేతో పాటుగా రాష్ట్ర పోలీసు హౌసింగ్ చైర్మన్ కోలేటి దామోదర్, ఎన్నికల ఇన్‌చార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు, నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2018లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే బరిలో నిలిచిన తనకు సహాయ సహకారాలు అందించి, సంపూర్ణ మద్దతు తెలిపి 26 వేల మెజారిటీతో గెలిపించారని, ఈ ప్రాంత ప్రజలు తనను కష్టకాలంలో కడుపులో పెట్టుకొని, కాపాడారని, వారి రుణం తీర్చుకునేందుకే నియోజకవర్గంలో మెడికల్ కళాశాలతో పాటు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు చేపట్టానన్నారు. తన జీవితం ఈ ప్రజలకే అంకితమని, తన చివరి శ్వాస ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటానన్నారు. ముంపుకు గురవుతున్న లోతట్టు ప్రాంతాల రక్షణ కోసం గోదావరి నదికి కరకట్టను నిర్మించాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రెవెన్యూ డివిజ న్ ఏర్పాటు, ఇంజనీరింగ్ కళాశాల, మైనింగ్ పాలిటెక్నిక్, ఐటీ,ఇండస్ట్రీయల్ పార్కుల నిర్మాణం, క్రీడా ప్రాంగణాలు వంటి మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందన్నారు. 30న జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి తనకు మరోమారు ఎమ్మెల్యేగా సేవ చేసే అదృష్టాన్ని కలిగించాలని, కేసీఆర్‌ని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, రాష్ట్ర నాయకురాలు మూల విజయా రెడ్డి, మండల ఎంపీపీ దుర్గం విజయ, కార్పొరేటర్లు పెంట రాజేష్, ఇంజపురి పులిందర్, రమణ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, అడ్డాల స్వరూప రామస్వామి, కల్వచర్ల కృష్ణ వేణి భూమయ్య, అడ్డాల గట్టయ్య, పొముకుంట్ల భాస్కర్, జనగామ కవిత సరోజిని, బొడ్డు రజిత, రాకం లత దామోదర్, సాగంటి శంకర్, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు గోపాల్, జంజర్ల మౌనిక, జెవి.రాజు, బాదె అంజలి, గాధం విజయ నందు,జిట్టవేన ప్రశాంత్, అనుముల కళావతి, విజయ చంద్రశేఖర్, స్వాతి, శాంత లక్ష్మి, నాగమణి తదితరులున్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నామినేషన్ సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలిచి వస్తా

మానకొండూర్‌లో నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే రసమయి



నవతెలంగాణ - తిమ్మాపూర్

ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ విజయం సాధిస్తానని మానకొండూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీ అందించి ఆశీర్వదించారని.. హ్యాట్రిక్ విజయం సాధించి వస్తానని అన్నారు.

కొండగట్టులో పూజలు

మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ కుటుంబ సమేతంగా గురువారం కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు ఎమ్మెల్యే రసమయని ఆశీర్వదించి, దైవ సన్నిధిలో నామినేషన్ పత్రాలకు పూజలు చేశారు.

వెనుకబడిన విద్యార్థుల విద్యాభివృద్ధిని పెంపొందించాలి

వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట



ప్రభుత్వ పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థుల విద్యాభివృద్ధిని పెంపొందించాలని వరంగల్ ఆర్‌జడీ కాటిపల్లి సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉమ్మడి మండలంలోని కొత్తపల్లి, సిరిసేడు, రామన్నపల్లి గ్రామాల్లో పాఠశాలల్లో సందర్శించారు. ఉపాధ్యాయుల బోధన పనితీరు, విద్యార్థుల తరగతికి తగ్గ విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. వెనుకబడిన విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించడానికి 2023 సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఒకటి నుంచి 5వ తరగతి వరకు ఎఫ్ఎల్ఎన్, 6 నుంచి 9 తరగతి వరకు ఉన్నతి, పదోతరగతి విద్యార్థులకు లక్ష్య పేరుతో ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ విడపు శ్రీనివాస్, ఆర్‌జేడీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అనురాస్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జరీనా అంజువ, జగదీశ్వర్, ఉపాధ్యాయులు పాకాల ప్రభాకర్‌రెడ్డి, ఏబూసి శ్రీనివాస్ ఉన్నారు.

ఎన్నికల ఫిర్యాదులను నేరుగా తెలియజేయండి..

అబ్జర్వర్లు డాక్టర్ సీఆర్.ప్రసన్న, ఎంఆర్.రవికుమార్

నవతెలంగాణ - కరీంనగర్

అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా ఫిర్యాదులు ఏవైనా ఉంటే నేరుగా తెలియజేయాలని కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాల ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ సీఆర్.ప్రసన్న, మానకొండూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ ఎంఆర్.రవికుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్‌లో వారు మాట్లాడారు. కరీంనగర్, చొప్పదండి ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉంటే, వాటిని స్వయంగా స్వీకరించడానికి ఉదయం 9.30 గంటల నుంచి ఉదయం 10.30 గంటల వరకు కరీంనగర్‌లోని ఆర్ అండ్‌బీ వసతి గృహం (సర్క్యూట్ రెస్ట్ హౌస్)లో సూట్ నెంబర్ 3లో అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అలాగే ఫోన్ నెంబర్ 8977114562 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

మానకొండూర్, హుజూరాబాద్ నియోజక వర్గాలలో ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉంటే, వాటిని స్వయంగా స్వీకరించడానికి ఉదయం 9 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు కరీంనగర్‌లోని ఆర్అండ్‌బీ వసతి గృహం (సర్క్యూట్ రెస్ట్ హౌస్)లో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఫోన్ నెంబర్ 8121292341 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

కౌంటింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



నవతెలంగాణ - భగత్‌నగర్ : సాధారణ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్‌కు ఎస్సారార్ కళాశాలలో ఏర్పాట్లను ముందుగానే సమకూర్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కరీంనగర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. గురువారం ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు చేపట్టిన ఏర్పాట్లను సీపీ అభిషేక్ మొహంతితో కలిసి పరిశీలించారు. కళాశాలలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. నవంబర్ 30న పోలింగ్ పూర్తిచేసుకొని, డిసెంబర్ 3న నిర్వహించనున్న కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాల కౌంటింగ్‌కు ముందుగానే ఏర్పాట్లను సమీక్షించుకోవాలని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి చెందిన ఎంట్రి, ఎగ్జిట్‌లను వేరువేరుగా ఉండాలని, కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలని, గత ఎన్నికలలో అనుభవాల దృష్ట్యా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఏసీపీ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో దర్బార్ కార్యక్రమం

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం





కమిషనరేట్ సాయుధ దళ (ఆర్మ్‌డ్ రిజర్వ్) పోలీసులతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో గల జాన్ విల్సన్ ఓపెన్ థియేటర్‌లో గురువారం సాయుధ దళ పోలీసులలోని పలు విభాగాలకు చెందిన అన్ని స్థాయిల అధికారులు, సిబ్బందితో కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున విధుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. సమర్థవంతమైన సేవలను ప్రజలకు అందించడం ద్వారానే పోలీసు శాఖతో పాటు జిల్లాకు గుర్తింపు లభిస్తుందన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించుటలో తమ వంతు సహకారం అందించాలన్నారు. చేసే ప్రతి మంచి పనికి రివార్డు అందజేస్తామన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పరిపాలన సి.రాజు, ఏసీపీ (ఏఆర్) ప్రతాప్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సురేష్, రజనీకాంత్, శ్రీధర్ రెడ్డి, శేఖర్ బాబు, డాగ్ స్క్వాడ్, బాంబు నిర్వీర్య బృందాలు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ సిబ్బంది, సాయుధ దళ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాన పార్టీలకు విజయాన్నిచ్చిన హుజురాబాద్..

నవతెలంగాణ - జమ్మికుంట

హుజురాబాద్ 1957లో నియోజకవర్గంగా ఏర్పడింది. ఇక్కడ ప్రధాన పార్టీల నాయకులు గెలుపొందారు. ముగ్గురు మంత్రులుగా పనిచేశారు. ఈ నియోజకవర్గంలో రెండు తాలుకాలు ఉండేవి. ఒకటి హుజురాబాద్ కాగా రెండవది భీమదేవరపల్లి. హుజురాబాద్ నియోజకవర్గం మొదట (ఎస్సీ)గా ఉండేది. ఇక్కడ నాలుగుసార్లు కాంగ్రెస్, మూడుసార్లు టీడీపీ, మూడుసార్లు ఇండిపెండెంట్లు, 6సార్లు బిఆర్ఎస్, ఒకసారి బీజేపీ అభ్యర్థులు విజయ సాధించారు. ఇక్కడ ఎమ్మెల్యేలుగా గెలిచిన ఇనుగాల పెద్దిరెడ్డి, కెప్టెన్ వి.లక్ష్మికాంతారావు, ఈటల రాజేందర్ మంత్రులుగా పనిచేశారు. 2004 నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తున్నారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరగడంతో కమలాపూర్ నియోజకవర్గ కేంద్రంతో పాటు జమ్మికుంట, వీణవంక హుజురాబాద్ నియోజకవర్గంలో విలీనం అయ్యాయి. కమలాపూర్ నియోజకవర్గం కనుమరుగయ్యింది. ఇక్కడి నుంచి 2009, 2010 ఉపఎన్నిక, 2014, 2018లో వరుసగా నాలుగు పర్యా యాలు ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

మంత్రులుగా ముగ్గురికి అవకాశం..

బీఆర్ఎస్ మొదటి ప్రభుత్వంలో ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రిగా రెండోసారి ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఈటెల రాజేందర్ పనిచేశారు. సీఎం కేసీఆర్ తో విభేదించి ఈటల రాజేందర్ 2021 లో మంత్రి పదవికి, ఎమ్మెల్యేగా రాజీనామా చేశారు. 2021లో బిజెపిలో చేరి ఉప ఎన్నికల బరిలో నిలిచారు. బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న హుజరాబాద్ లో 2021 జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ విజయం సాధించారు.

విజేత	ప్రత్యర్థి
1957 పొలుసాని నరసింగరావు (స్వతంత్ర) 24296	గాడిపెల్లి రాములు (స్వతంత్ర) 19373
1962 గాడిపెల్లి రాముల (కాంగ్రెస్) 22162	నాయిని దేవయ్య (సీపీఐ)8057
1967 పొలుసాని నరసింగరావు (కాంగ్రెస్) 23470	కొత్త రాజిరెడ్డి (స్వతంత్ర) 18197
1972 వొడితల రాజేశ్వర్‌రావు (కాంగ్రెస్) 29686	అలిగిరెడ్డి కాశీవిశ్వనాథరెడ్డి (స్వతంత్ర) 22153
1978 దుగ్గిరాల వెంకట్రావు (కాంగ్రెస్) 35516	అలిగిరెడ్డి కాశీవిశ్వనాథరెడ్డి (జనతాపార్టీ) 21822
1983 కొత్త రాజిరెడ్డి (స్వతంత్ర) 24785	దుగ్గిరాల వెంకట్రావు (స్వతంత్ర) 20602
1985 దుగ్గిరాల వెంకట్రావు (టీడీపీ)54768	భాస్కర్‌రెడ్డి (కాంగ్రెస్) 17876
1989 కేతిరి సాయిరెడ్డి (స్వతంత్ర) 32953	దుగ్గిరాల వెంకట్రావు (టీడీపీ) 29251
1994 ఇనుగాల పెద్దిరెడ్డి (టీడీపీ) 57727	బొప్పరాజు లక్ష్మీకాంతరావు (కాంగ్రెస్) 38436
1999 ఇనుగాల పెద్దిరెడ్డి (టీడీపీ) 45200	కేతిరి సాయిరెడ్డి (కాంగ్రెస్) 38770
2004 వొడితల లక్ష్మీకాంతరావు (టీఆర్ఎస్) 81121	ఇనుగాల పెద్దిరెడ్డి (టీడీపీ) 36451
2008 వొడితల లక్ష్మీకాంతరావు (టీఆర్ఎస్) 53547	కేతిరి సుదర్శన్‌రెడ్డి (కాంగ్రెస్) 32727
2009 ఈటల రాజేందర్ (టీఆర్ఎస్) 56752	వకులాభరణం కృష్ణమోహన్‌రావు (కాంగ్రెస్) 41717
2010 ఈటల రాజేందర్ (టీఆర్ఎస్) 93026	ముద్దసాని దామోదర్‌రెడ్డి (టీడీపీ)13799
2014 ఈటల రాజేందర్ (టీఆర్ఎస్) 95315	కేతిరి సుదర్శన్‌రెడ్డి (కాంగ్రెస్) 38278
2018 ఈటల రాజేందర్ (టీఆర్ఎస్) 110000	పాడి కౌశిక్‌రెడ్డి (కాంగ్రెస్) 61730
2021 ఈటల రాజేందర్ (బీజేపీ)101974	గెల్లు శ్రీనివాస్ యాదవ్ (బీఆర్ఎస్) 79452

నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలు ఇలా..

హుజురాబాద్ నియోజకవర్గం 1957లో ఏర్పడగా మొదటగా ఎస్సీ రిజర్వ్‌డ్‌గా ఉండేది. 1960లో జనరల్ నియోజకవర్గంగా మారింది. 1957 నుంచి ఇప్పటివరకు 14 సాధారణ, మూడు ఉప ఎన్నికలు జరిగాయి. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. దీంతో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న సైదాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలు హుస్నాబాద్ నియోజకవర్గంలో కలిశాయి. కమలాపూర్ నియోజకవర్గాన్ని హుజురాబాద్‌లో విలీనం చేశారు. 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో 69 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి. హుజురాబాద్ మండలంతో పాటు జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాలు ఉండగా మొత్తం 62 గ్రామాలు నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. అందులో 305 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. మొత్తం 2లక్షలా 44514 మంది ఓటర్లు ఉండగా అందులో 119676 మంది పురుషులు, 124833 స్త్రీలు, ఐదుగురు ట్రాన్స్‌జెండర్‌లు ఉన్నారు.



నవతెలంగాణ 9
జగిత్యాల
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

ఆలయ అభివృద్ధికి విరాళం



నవతెలంగాణ - ఎండపల్లి
మండల కేంద్రంలోని మడేలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం రజక సంఘం అధ్యక్షుడు నస్పూరి మల్లేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోనుగోటి శ్రీనివాస్‌రావును గురువారం కలసి విన్నవించగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని సంఘ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు శ్రీనివాస్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎండపల్లి రజక సంఘం అధ్యక్షుడు నస్పూరి మల్లేష్, ఉపాధ్యక్షుడు కాల్వ శంకరయ్య, సబ్బ రాజేశం, కాల్వ రమేష్, కాల్వ మల్లయ్య, కాల్వ తిరుపతి, కాల్వ రాజయ్య, కాల్వ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొప్పుల గెలుపుకై నాయకుల పాదయాత్ర


పాదయాత్రలో పాల్గొన్న కొప్పుల కూతురు నందిని

నవతెలంగాణ వెల్గటూర్ :
ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ గురువారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఏంఎమ్‌సీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి వెల్గటూర్ మండల నాయకులు, యువ నాయకులు రాజక్కపల్లి నుండి ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వరకు 18 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. మార్గమధ్యలో ఈశ్వర్ తనయ నందిని పాదయాత్రలో పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు రియాజ్, రామగిరి మల్లేశం, చొప్పదండి సురేందర్, వన్నెల దామోదర్, కుషనపల్లి రవీందర్, మధుకర్, ఉపరపు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రవిశంకర్ గెలుపు కోసం కృషి చేయాలి



నవ తెలంగాణ - కొడిమ్యాల
చొప్పదండి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకే రవిశంకర్‌ను రెండోసారి గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు ,సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనరసింగరావు కార్యకర్తలను కోరారు. గురువారం చింతలపల్లి గ్రామానికి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

బ్లింకర్‌ను సరిచేసేదెప్పుడు



నవతెలంగాణ-రాయికల్
పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత సూచిక సోలార్ బ్లింకర్ కొన్నిరోజుల నుంచి బస్ స్టాండ్ వైపుకు బదులుగా మరో వైపుకు తిప్పి ఉండటంతో వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బ్లింకర్‌ను చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు

పెగడపల్లి ఎస్సై సతీష్



ఎస్సై సతీష్

నవతెలంగాణ- పెగడపల్లి:
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో ఎవరైనా రాజకీయాలకు సంబంధించి రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు తప్పవని పెగడపల్లి ఎస్సై సతీష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపుల్లో రాజకీయంగా కించపరిచే విధంగా పరస్పరం రెచ్చగొట్టే పెట్టకుండా గ్రూప్ అడ్మిన్‌లు జాగ్రత్తలు వహించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

రాజ'కీ'య నజరానా

- జిల్లాలో ప్రధాన పార్టీల భారీ ఆఫర్లు
- ఫిరాయింపుల కోసం అన్ని రకాల ఎత్తుగడలు
- యూత్ పైనే ఎక్కువ ఫోకస్
- కుల సంఘాలకుగాలం



నవ తెలంగాణ-జగిత్యాల టౌన్
జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు కోసం అన్ని రకాల ఎత్తుగడలను వేస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీలకు చెందిన సీనియర్ నేతలు, ముఖ్య కార్యకర్తలను అలాగే ఆ పార్టీల్లోని అసంతృప్తి, అసమ్మతి నాయకులకు భారీగా నజారానాలు ప్రకటిస్తూ వారిని తమ పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. వీరితో పాటు యూత్, మహిళా సంఘాలు, కుల సంఘాలకు సైతం పార్టీలు గాలం వేస్తున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీతో పాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా నజరానాల పర్వం కొనసాగిస్తుండడం ఆసక్తికరంగా మారుతోంది. నాయకులు తాము పార్టీలో చేరాలంటే రేట్ ఫిక్స్ కూడా చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో ప్రతీరోజూ ప్రధాన పార్టీలు చేరికల పర్వానికే అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. ముఖ్యంగా యూత్, కుల సంఘాలనే టార్గెట్‌గా చేసుకుంటూ వారికి పెద్దమొత్తంలో ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఎప్పుడు ఎవరు ఏ పార్టీలో చేరుతున్నారో తెలియని పరిస్థితి కొనసాగుతోంది.

అన్ని పార్టీలది అదే బాట :
జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో అన్ని పార్టీలు చేరికలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఎదుటి పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలను తమ పార్టీలోకి చేర్పించుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు కొనసాగిన్నారు. పార్టీలు చేరికలపై పోటీపడుతుండడం ప్రస్తుత ఎన్నికల్లో హాట్ టాఫిక్‌గా మారుతుంది. పైగా ప్రతిరోజూ విందులు ఉండాల్సిందే.. పార్టీలో చేర్చుకునే వ్యక్తి సామాజిక రాజకీయ బలాన్ని పరిశీలించి ధరను నిర్ణయిస్తున్నట్లు చెబుతున్నారు. ముందుగానే డబ్బులకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంటున్నారు. కనీసం లక్ష రూపాయలకు తగ్గకుండా ఈ ఒప్పందాలు కొనసాగుతున్నాయంటున్నారు. కుల సంఘాలకు మాత్రం రెండు లక్షల నుంచి ఐదు లక్షల వరకు కూడా సజరానాలు అందించేందుకు ఒప్పందాలు జరుగుతున్నాయని సమాచారం.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- మెట్‌పల్లి మేజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్



మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ అరుణ్ కుమార్

నవతెలంగాణ -మెట్ పల్లి
విద్యార్థులకు, మైనర్లకు చట్టాలపై అవగాహన కలిగివుండాలని మెట్ పల్లి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ అన్నారు. గురువారం జాతీయ న్యాయసేవల దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దాపూర్ క్యాంప్ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చట్ట ప్రకారం నడుచుకుంటూ, గంజాయి, మద్యపానం, ధూమపానం లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎలాంటి వాహనాలు నడపకూడదన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఒజ్జెల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విద్యాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మల్లాపూర్
మండలంలోని వీవీరావు పేట, వేంపల్లి, గొర్రెపల్లి, గ్రామాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు డీలర్ మల్లయ్య, అధికార ప్రతినిధి ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్ రావు, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్,పీఎసీఎస్ చైర్మన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోతారం గ్రామ కాంగ్రెస్ మహిళా కమిటీ నియామకం



నవతెలంగాణ-ముత్తారం:
పోతారం గ్రామ కాంగ్రెస్ మహిళా కమిటీని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ నియామించారు. గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ఒల్లపు వనజ, ఉపాధ్యక్షురాలుగా చింతల అనూష, ప్రధాన కార్యదర్శిగా బండ పద్మ, కార్యదర్శిగా గాడిచర్ల రామమల్లమ్మ, కోశాధికారిగా నూనె బుచ్చమ్మ, కార్యవర్గ సభ్యులుగా నూనె మమత, బూర్ల వెంకటమ్మ, తమ్మశెట్టి హేమలతలు నియమితులయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండ సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చెల్కల జితేందర్ యాదవ్, గోవిందుల ఆనంద్, మొగిలి గౌడ్, మల్యాల రాజయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్ర మల్లయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు నెత్తెట్ల కిరణ్, నాయకులు చెల్కల ఓదెలు, చెల్కల కిషన్, చెల్కల కాంతయ్య, సిరారపు నరేష్, మహిళలు చెల్కల నీరజ, చెల్కల పద్మ, బత్తుల లావణ్య, మల్లమ్మ, నూనె సుభద్ర తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-రాయికల్
మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు అంకతి శ్రీనివాస్, గ్రామసేవాసమితి అధ్యక్షుడు కంటే విష్ణు, ఒరగంటి రాజేందర్, గోపి ప్రసాద్ గురువారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆదిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మారంపెల్లి గంగాధర్, సీనియర్ నాయకులు వేముల మురళి, ఏలేటి జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివ మారుతిని సన్మానించిన జిల్లా ఎస్పీ


శివ మారుతి రెడ్డి సన్మానిస్తున్న ఎస్పీ

నవ తెలంగాణ జగిత్యాల టౌన్
యూపీఎస్సీ సివిల్స్‌లో 132వ ర్యాంకు సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్‌కు ఎంపికై ప్రస్తుతం శిక్షణలో ఉన్న జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు శివ మారుతి రెడ్డి,జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ శివమారుతి రెడ్డిని సన్మానించి అభినందించారు.

బీఆర్ఎస్ చేరిన అక్కెపల్లి మాజీ ఉప సర్పంచ్


ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువాలు కప్పి

నవతెలంగాణ-మంథని
మంథని మండలం అక్కేపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్‌తో పాటు సీనియర్ నాయకులు సిద్ద సదయ్య,సిద్ద కోటేష్, పెయ్యాల శ్రీకాంత్, పెయ్యాల సాయి, నారాయణ, వెంకటి, ఓదెలుతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మంథనిలోని రాజగృహాలో వారికి బీఆర్ఎస్ పార్టీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పెయ్యాల కుమార్ మాట్లాడుతూ తాము కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నామని తెలిసినా తమ సమస్యలు తీర్చిన నాయకుడు పుట్టమధూకర్ అని కొనియాడారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఎక్కడో ఉండి తమ సమస్యను పరిష్కరించాలని మండల స్థాయి నాయకులకు చెప్పితే పనులు కావడం లేదన్నారు.పుట్ట మధు గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు.

ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలి

నగరపాలక సంస్థ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్

నవతెలంగాణ - కరీంనగర్



మాట్లాడుతున్న కమిషనర్ బోనగిరి శ్రీనివాస్

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటును జన్మహక్కుగా కల్పించింది, ప్రతి ఒక్కరు 30వ తేదీన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఓటు ప్రాధాన్యతపై కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ 10,11,12,33,51 డివిజన్ పరిధిలో విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికులకు భగత్ నగర్‌లోని భగత్ సింగ్ చౌరస్తాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ నరేష్ బాబు, కరీంనగర్ ఎస్వీఈఈపీ నోడల్ ఆఫీసర్ బి.రవీందర్, మెప్మా, అనిత టీఎంసీ, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

హుజురాబాద్ లో 12 నామినేషన్లు

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గానికి గురువారం 12 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్.రాజు తెలిపారు. బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా పల్లె ప్రశాంత్ గౌడ్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పైడిపల్లి అంజయ్య, దళిత బహుజన పార్టీ అభ్యర్థిగా దేవుడు శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ తరపున ఈటల జమునారెడ్డి, యుగ తులసి పార్టీ అభ్యర్థిగా కాశెట్టి కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా బరిగే మాధవరాణి, జక్కే వీరస్వామిగౌడ్, మౌటం సంపత్, బండి శ్రీనివాస్, చందా రాజేష్, చల్లా తిరుపతిరెడ్డి నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోపాల్ పూర్ గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సుమారు 500మంది కాంగ్రెస్‌లో చేరారు. వారిలో భూసారపు భూమయ్య, దుబ్బసి హరీష్, బుర్ర బాబుగౌడ్, మహిపాల్‌రెడ్డి, ధర్మ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహనాచారి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, శకుంతలాదేవి, నాయకులు పాల్గొన్నారు.

నేను బీఆర్ఎస్‌లోనే ఉన్న

చొప్పదండి మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి

నవతెలంగాణ - చొప్పదండి



తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, ఏ ఇతర పార్టీలో చేరలేదని చొప్పదండి మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ మారినట్లుగా వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. బుధవారం నామినేషన్ సందర్భంగా తన భార్య మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వెంటనే ఉన్నామని తెలిపారు.

మాదిగ విశ్వరూప మహాసభను కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ - సైదాపూర్ : మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 11న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగ విశ్వరూప మహాసభ కరపత్రాలను మండలంలో రుద్రారపు రవితేజ మాదిగ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రాంచందర్ మాదిగ, రుద్రారపు సంజీవ్, సత్యనారాయణ, కొంకట కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా తాళ్లపెల్లి రవికుమార్‌గౌడ్

నవతెలంగాణ - గన్నేరువరం



బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా కొండాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవికుమార్‌గౌడ్ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గంప వెంకన్న అందజేశారు.

నవంబర్ 30 వేతనంతో కూడిన సెలవు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - కరీంనగర్ : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నవంబర్ 30న రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు వేతనంతో కూడిన ప్రభుత్వ సెలవును ప్రకటిస్తూ ప్రభుత్వం రాజపత్రాన్ని జారీ చేసిందని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించినందున కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాలలో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోని జిల్లాలో వంద శాతం ఓటింగ్ జరిగేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండండి

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్

నవతెలంగాణ - హుజురాబాద్

సంక్షేమ బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ కోరారు. గురువారం పట్టనంలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ రుణం తీర్చుకోవాలని కోరారు. హుజురాబాద్ సింగిల్ విండో అధ్యక్షుడు ఎడవెల్లి కొండల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు సంఘం ఐలయ్య బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ - రామడుగు

మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన యువకులు బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు, రామడుగు సింగిల్విండో చైర్మెన్ వీర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, ఉపసర్పంచ్ పూదరి వెంకటేష్, వార్డు సభ్యులు వంగ వెంకట రమణ, ఆరెపల్లి ప్రశాంత్, తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - సైదాపూర్ : మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో పలువురు యువకులు చేరారు. వారికి వెన్కేపల్లి సైదాపూర్‌లోని బీఆర్ఎస్ మండల కార్యాలయంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తనయుడు ఇంద్రనీల్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సొసైటీల చైర్మన్లు తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ కొత్త మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజయ్య, మహిళ మండల అధ్యక్షురాలు దెవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎల్‌పి నేత మాదాడి రమేష్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాపూర్



గజ్వేల్, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనవెంట బీఆర్ఎస్ ఎల్ పి సెక్రటరీ మాదాడి రమేష్‌రెడ్డి వెళ్లారు.

మూడు సెట్ల నామినేషన్లను దాఖలు చేసిన సుంకె రవిశంకర్

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కు మూడు సెట్ల నామినేషన్ ను వేరువేరుగా దాఖలు చేశారు. ఆయన వెంట ఎంపీపీలు పర్లపల్లి వేణుగోపాల్, రవీందర్, సింగల్‌విండో చైర్మన్లు దూలం బాలాగౌడ్, మేనేని రాజనర్సింగరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు, రామడుగు మార్కెట్ చైర్మన్ మామిడి తిరుపతి, మార్కొండ కిష్టారెడ్డి, సాంబయ్య రవీందర్ ఉన్నారు.

విజ్ఞాన్ నెక్స్ట్ జెన్‌లో చట్టాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ - హుజురాబాద్



హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో గురువారం లీగల్ సర్వీస్ డే సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పిల్లలకి చట్టాలపై అవగాహన కల్పించారు. ఇందులో డివి నాగేశ్వరరావు, సీనియర్ సివిల్ జడ్జి జి.స్వాతి, సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్‌లు మాట్లాడారు.

సీపీఐ మద్దతు కోరిన కాంగ్రెస్ అభ్యర్థి సత్యనారాయణ

నవతెలంగాణ - కరీంనగర్



మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం సీపీఐ కార్యాలయానికి వచ్చి మద్దతు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు ఉన్నందున మానకొండూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సీపీఐ సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు సీపీఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ మర్రి వెంకటస్వామి తెలిపారు.

చొప్పదండి లో 9 నామినేషన్ లు దాఖలు

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో గురువారం 9 నామినేషన్‌లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారి ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మేడిపల్లి సత్యం 1, బీఆర్ఎస్ అభ్యర్థిగా సుంకె రవిశంకర్ 3, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి బంగారి మాధవ్ 1, ఇండిపెండెంట్ దాసరి విద్యాసాగర్ 1, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా విజయ్ కుమార్ ఎమ్మెస్ 1, ఇండిపెండెంట్ అభ్యర్థిగా గౌరు అజయ్ కుమార్ 1, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి జంగం సాధన 1 నామినేషన్లు దాఖలు చేశారు.

మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో పారడైజ్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కొత్తపల్లి


విద్యార్థులతో పారడైజ్ పాఠశాల చైర్మెన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి

రేకుర్తిలోని పారడైజ్ పాఠశాల విద్యార్థులు ఐఎంఒ ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన గణిత పరీక్షలలో ప్రతిభ కనబర్చారు. పి.అక్షిత, పి.శివాని, హెచ్.శ్రీజ, జి.లాస్య, బి.మేఘన తదితర విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు పారడైజ్ పాఠశాల చైర్మెన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్‌ప్రిన్సిపాల్ ఎ.మధు, ఏఓ కే.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.